నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 27 2025

suryachitramagazine@gmail.com



# జనసేనకు సహకరిస్తున్నదెవరు?

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025





తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసుతో ఏపీకి లింక్స్ ఉన్నట్టు బయటపడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ కేసు హాట్ హాట్ టాపిక్ అయింది. తన ఫోన్ ట్యాప్ చేశారని ప్రస్తుత ఏపీ కాంగ్రెస్ నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల ఆరోపణలు చేశారు. తన ఫోన్ ట్యాప్ కావడం వెనుక జగనన్న హస్తం ఉన్నట్లు తెలిపారు. షర్మిలను మాత్రమే కాదు... సినిమా ఇండస్ట్రీలోని పవన్ కళ్యాణ్ సన్నిహితులను సైతం టార్గెట్ చేస్తూ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# జనసేనకు సహకరిస్తున్నదెవరు..?

## పవన్ సన్నిహితులే టార్గెట్ గా ఫోన్ ట్యాపింగ్.. జగన్ కోసం సినిమా ఇండస్ట్రీ టార్గెట్

### పవన్ ఆప్త మిత్రుడు ప్రధాన టార్గెట్!?

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవన్ కళ్యాణ్ సన్నిహితులు ఎవరు? అని ప్రశ్నిస్తే... నలుగురైదుగురు కనిపిస్తారు. వాళ్ళ పేర్లు మాత్రమే వినపడతాయి. రెండు నుంచి ఐదో స్థానం వరకు పలువురు పేర్లు కిందకి పైకి మారొచ్చు. కానీ ఒక్కరి పేరు మాత్రం ఎవరిని అడిగినా మొదటి స్థానంలో ఉంటుంది. పవన్ ఆప్త మిత్రుడిగా అందరికీ తెలిసిన ఆ దర్శకుడు ఫోన్ ట్యాప్ చేశారని తెలుస్తోంది. రాజకీయాలలో ఆయన ఎప్పుడూ క్రియాశీలకంగా వ్యవహరించినది లేదు. రాజకీయ నాయకులతో ఆయన మాట్లాడినది కూడా లేదు. పవన్ సన్నిహితులు కావడం వల్ల... జనసేనానికి సలహాలు ఇస్తున్నారనే అనుమానంతో ఆయన ఫోన్ ట్యాప్ చేశారని టాక్.

### పవన్ కుటుంబ సభ్యులనూ వదల్లేదు!

పవన్ కళ్యాణ్ కుటుంబం అంతా ఇండస్ట్రీలో ఉంది. ఆయన పిల్లలు చిన్న వాళ్ళు. ఇంకా ఇండస్ట్రీలో ఎంటర్ కాలేదు. అయితే... మెగాస్టార్ చిరంజీవి, మెగా బ్రదర్ నాగబాబు సహా వాళ్ల పిల్లలు రామ్ చరణ్, వరుణ్ తేజ్, సుస్మిత, నిహారిక టాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్నారు. మెగా మేనల్లుడు సాయి దుర్గా తేజ్ పొలిటికల్ ట్వీట్స్ కూడా చేశారు. వాళ్ల ఫోన్స్ కూడా ట్యాప్ చేశారని టాక్. పవన్ కుటుంబ సభ్యులను సైతం వదల్లేదట.

### ఫైనాన్షియల్ సపోర్ట్ ఇచ్చిన నిర్మాతలపై!

జనసేన పార్టీ స్థాపించిన పదేళ్ల తర్వాత పవన్ కళ్యాణ్, ఆయన పార్టీ విజయ పథంలోకి వచ్చింది. అధికారంలో లేని సమయంలో నిర్వహించిన రాజకీయ సభలో పవన్ పదేపదే ప్రస్తావించిన అంశం ఒకటి... పార్టీని నడపడం కోసం డబ్బులు అవసరమని, అందుకోసం సినిమాలు చేయక తప్పదని తేలడంతో.. పవన్ ఆర్థిక మూలాల మీద దెబ్బ కొట్టడం కోసం ఆయనతో సినిమాలు తీసిన నిర్మాతలను టార్గెట్ చేశారట. ఆ సమయంలో పవన్ హీరోగా నటించిన సినిమాల మీద ఏపీలోని ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పవన్‌తో సినిమాలు నిర్మించిన, ఆయా సినిమాలు నిర్మించడం ద్వారా పవన్ పార్టీకి పరోక్షంగా ఆర్థిక సహకారం అందించిన నిర్మాతలను టార్గెట్ చేస్తూ ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ముఖ్యంగా పవన్ రీ ఎంట్రీ ఇచ్చిన సినిమా నిర్మాత తెలంగాణ వాసి అయినప్పటికీ... ఆయన ఫోన్ ట్యాప్ చేశారు. అటు ఏపీ ప్రభుత్వం, ఇటు తెలంగాణ ప్రభుత్వం... రెండిటిలోని పెద్దలు అతడిని టార్గెట్ చేశారట.

### హీరోయిన్ల ఫోనులు సైతం టార్గెట్ చేస్తూ...

పవన్ సన్నిహిత మిత్రుడైన దర్శకుడితో పాటు ఆయన కుటుంబ సభ్యులు, నిర్మాతలు మాత్రమే కాదు... సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సైతం ఫోన్ ట్యాపింగ్ బాధితులే. అప్పట్లో ఏపీలో అధికారంలో ఉన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి స్నేహం కోసం సినిమా ఇండస్ట్రీలో పవన్ సన్నిహితులను టార్గెట్ చేస్తూ అప్పటి తెలంగాణ ప్రభుత్వం ట్యాపింగ్‌కి పాల్పడితే... వాళ్లతో పాటు కొంత మంది హీరోయిన్ల ఫోనులు సైతం ట్యాప్ చేశారు. ఇప్పుడు వాళ్ళందరి పేర్లు బయటకు రాకుండా గోప్యంగా ఉంచుతున్నప్పటికీ... ఎవరెవరి ఫోనులు ట్యాప్ అయ్యాయనేది ఫిలిం ఇండస్ట్రీలో కొందరికి తెలుసు. అప్పటి జగన్ ప్రభుత్వం తమను మళ్ళీ అధికారంలోకి రాకుండా చేయడంలో పవన్ క్రియాశీలక పాత్ర పోషిస్తారని విషయాన్ని గుర్తించడం వల్ల ఇదంతా జరిగిందని, తెలుగు దేశంతో పవన్ చేతులు కలిపితే తమకు ఓటమి తప్పదని గుర్తించి ముందస్తుగా కొన్ని అడ్డదారులు తొక్కిందని రాజకీయ - సినీ వర్గాల్లో గుసగుసలు వినపడుతున్నాయి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025



**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి ఈ ఏడాది రెండు సినిమాలు రిలీజ్ కావడం గ్యారెంటీ. వచ్చే నెలలో 'హరిహర వీరమల్లు' విడుదలకు రెడీ అవుతోంది. త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు. ఆ తర్వాత 'ఓజీ' రిలీజ్ అవుతోంది. సెప్టెంబర్ 25న ఆ సినిమా థియేటర్లలోకి రావడానికి రెడీగా ఉంది. ఈ రెండు సినిమాలకు సోలో రిలీజ్ దక్కడం లేదు. ఆయా సినిమాలతో పాటు వేరే సినిమాలు కూడా సేమ్ రిలీజ్ డేట్‌కి థియేటర్లలోకి వస్తున్నాయి. మరి, ఈ విషయంలో ఛాంబర్ ఎందుకు మౌనంగా ఉంటుందనేది పవన్ అభిమానులతో పాటు ఇండస్ట్రీలో కొంత మంది సంధిస్తున్న ప్రశ్న.**

# పవన్ సినిమాలకు సోలో రిలీజ్ దక్కకుండా ప్లాన్
# ఛాంబర్ ఎందుకు సైలెంట్‌గా ఉంటోంది?

జూలై 25న 'హరిహర వీరమల్లు' థియేటర్లలోకి రానుంది. రిలీజ్ డేట్ ఇంకా అఫీషియల్‌గా అనౌన్స్ చేయలేదు. కానీ ఆ రోజు థియేటర్లలోకి రావడం గ్యారెంటీ. అందులో మరో సందేహం లేదు. జూలై 25న విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగ వంశీ ప్రొడ్యూస్ చేసిన 'కింగ్‌డమ్' విడుదలకు రెడీ అవుతోంది.

## వీరమల్లు వర్సెస్ కింగ్‌డమ్

ప్రస్తుతానికి 'కింగ్ డమ్' విడుదల జూలై 4న! అయితే ఇంకా సినిమా షూటింగ్ కొంత పెండింగ్ ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ కంప్లీట్ కావడానికి కొంత సమయం అవసరం. అందుకని విడుదల వాయిదా వేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే ఓటీటీ రైట్స్ తీసుకున్న నెట్‌ఫ్లిక్స్ జూలై 4న కాకపోతే జూలై 25న విడుదల చేయమని కండిషన్ పెడుతోంది. ఎందుకంటే 'హరిహర వీరమల్లు' ఓటీటీ రైట్స్ అమెజాన్ ప్రైమ్ వీడియో తీసుకుంది. దానికి పోటీగా విజయ్ దేవరకొండ సినిమా విడుదల చేయించాలనేది వాళ్ల ప్లాన్.

విజయ దశమి కానుకగా సెప్టెంబర్ 25న 'ఓజీ' విడుదల కానుంది. అదే రోజున గాడ్ ఆఫ్ మాసెస్, నట సింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన 'అఖండ 2 తాండవం' కూడా విడుదలకు రెడీ అవుతుంది. సినిమా విడుదల వాయిదా పడుతుందని వార్తలు వచ్చినప్పటికీ... బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన టీజర్‌లో సెప్టెంబర్ 25న రిలీజ్ అని కన్ఫర్మ్ చేశారు.

## ఛాంబర్ ఎందుకు మౌనంగా ఉంటోంది?

ఫెస్టివల్ సీజన్ ఉన్నప్పుడు రెండేసి భారీ సినిమాలో థియేటర్లలో రావడం ఇటీవల మొదలు అయ్యింది. సంక్రాంతికి లేదంటే క్రిస్మస్ సమయంలో మాత్రమే అది సహజంగా జరుగుతుంది. మిగతా రోజుల్లో రెండు భారీ సినిమాలు ఒకే రోజు రావడం వల్ల డిస్ట్రిబ్యూటర్లతో పాటు ఎగ్జిబిటర్లు లాస్ అవుతారని, అందుకని మినిమం ఒక్క వారం అయినా సరే గ్యాప్ ఉండేలా చూసుకోవాలని గతంలో ఛాంబర్ చెప్పింది. మరి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటోంది? అని ఇండస్ట్రీలో కొందరు ఆఫ్ ది రికార్డ్ ప్రశ్నిస్తున్నారు. సంక్రాంతి, క్రిస్మస్ సీజన్లలోనూ రిలీజ్ డేట్స్ మధ్య రెండు మూడు రోజులు గ్యాప్ ఉండేలా చూస్తున్నారు. ఇక్కడ సేమ్ డే రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. దాంతో క్లాష్ తప్పడం లేదు. ఫిలిం ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూ షన్, ఎగ్జిబిషన్ సెక్టార్లలో కీలకంగా ఉన్న కొందరు వ్యక్తులు ఛాంబర్ పదవుల్లో ఉన్నారు. వాళ్ల సినిమాలు వచ్చినప్పుడు తమకు అనుకూలంగా అటువంటి (వారం గ్యాప్) రూల్స్ తీసుకు వస్తున్నారని, మిగతా సినిమాలు వచ్చినప్పుడు తమకు పట్టనట్టు మౌనంగా ఉంటున్నారని గుసగుసలు వినపడుతున్నాయి.

డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ వాట్సాప్ గ్రూపులో వీరమల్లకు వ్యతిరేకంగా కొందరు చేసిన మెసేజ్‌లు పవన్ కళ్యాణ్ దృష్టికి వెళ్లాయని 'బన్నీ' వాసు చెప్పారు. ఆ వివాదంలో పవన్ ఆగ్రహం వ్యక్తం చేయడం, ఆ తర్వాత వీరమలకు వ్యతిరేకంగా పావులు కలిపిన వ్యక్తులు సైలెంట్ కావడం తెలిసిన విషయాలే. ఇప్పుడు సోలో రిలీజ్ దక్కకుండా చేయడం వెనకాల వాళ్ల హస్తం ఉందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. ఇండస్ట్రీకి సాయం అందించాలని పవన్ చూస్తుంటే ఆయన సినిమాలకు వ్యతిరేకంగా కొందరు పావులు కలపడం చాలామందిని ఆశ్చర్యానికి గురి చేస్తున్న అంశం.










# ఈ వారం ఓటీటీలో సందడే సందడి..

ప్రతి వారం థియేటర్‌తో పాటు ఓటీటీలో సినిమాల సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. సినీ ప్రియులని అలరించేందుకు ప్రతి వారం కూడా పవర్ ఫుల్ డ్రామాలు, థ్రిల్లింగ్ మూవీస్ విడుదల కాబోతున్నాయి. తెలుగు, తమిళం, మలయాళం చిత్రాలు ఓటీటీ రిలీజ్ కు సిద్ధంగా ఉండటం విశేషం.. అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్ ఫ్లిక్స్, జియో హాట్ స్టార్, జీ5 వంటి ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో పలు సినిమాలు సందడి చేయనున్నాయి.




ఈ వారం ఓటీటీలో సందడే సందడి.. ఏకంగా 18 మూవీస్ రిలీజ్

ప్రతివారం థియేటర్‌తో పాటు ఓటీటీలో సినిమాల సందడి ఓ రేంజ్‌లో ఉంటుంది. సినీ ప్రియులని అలరించేందుకు ప్రతి వారం కూడా పవర్ ఫుల్ డ్రామాలు, థ్రిల్లింగ్ మూవీస్ విడుదల కాబోతున్నాయి. తెలుగు, తమిళం, మలయాళం చిత్రాలు ఓటీటీ రిలీజ్ కు సిద్ధంగా ఉండటం విశేషం.. అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్ ఫ్లిక్స్, జియో హాట్ స్టార్, జీ5 వంటి ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో పలు సినిమాలు సందడి చేయనున్నాయి. ఇక ఈ వారం థియేటర్స్‌లో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న విడుదల కాబోతుంది. ఈ సినిమాకి పోటీగా మరే సినిమా రిలీజ్ కావడం లేదు. హిందీలో మా అనే చిత్రం రిలీజ్ అవుతుంది. విజయ్ ఆంటోనీ మార్గన్ ది డెవిల్ చిత్రం కూడా ఈ వారమే రానుంది.

ఓటీటీలో సందడి చేయనున్న సినిమాల జాబితా చూస్తే ముందుగా నెట్‌ఫ్లిక్స్‌లో రైడ్2 (హిందీ మూవీ) జూన్ 27వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. (మూవీ) ఇంగ్లీష్ జూన్ 26 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.ఇక అమెజాన్ ప్రైమ్ లో చూస్తే పంచాయత్ 4 (హిందీ సిరీస్) జూన్ 24 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. సన్ నెక్స్ట్ లో అజాదీ ( తమిళ సినిమా)- జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుండగా, ఒక పథకం ప్రకారం ( తెలుగు మూవీ)- జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుంది. ఇక బుక్ మై షోలో అల్ఫా ( ఇంగ్లీష్ చిత్రం)- జూన్ 24 నుండి స్ట్రీమ్ కానుంది. ద బ్రేకప్ క్లబ్( దచ్ మూవీ)- జూన్ 24 నుండి, రక్త బీజ్ ( గుజరాతి సినిమా)- జూన్ 26 నుండి స్ట్రీమ్ కానుంది.

జియో హాట్‌స్టార్‌లో స్మార్ట్ ఆఫ్ బ్యూటీ (వెబ్‌సిరీస్) స్క్విడ్ గేమ్: ఫైనల్ సీజన్ (వెబ్‌సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి, ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో (రియాల్టీ షో) జూన్ 28 వ తేదీ నుంచి, పింటు పింటు సుగ్గా జూన్ 26 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుండగా, తు దద్కన్ మే దిల్ (హిందీ మూవీ) జూన్ 23 వ తేదీ నుంచి, ది గిల్డెడ్ ఏజ్ (వెబ్‌సిరీస్: సీజన్3) జూన్ 23 వ తేదీ నుంచి, ఐరన్ హార్ట్ (మూవీ) జూన్ 25 వ తేదీ నుంచి, ది బేర్ (వెబ్‌సిరీస్: సీజన్4) జూన్ 26 వ తేదీ నుంచి , మిస్టరీ (వెబ్‌సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి, ది బ్రూటలిస్ట్ (మూవీ) జూన్ 28 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక జీ5 లో చూస్తే .. విరాటపాలెం: పీసీ మీనా రిపోర్టింగ్ (తెలుగు సిరీస్) జూన్ 27 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.బిబిషన్ (బెంగాలీ వెబ్‌సిరీస్) జూన్ 27వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఆపిల్ ప్లస్ టీవీ లో స్మోక్ ( ఇంగ్లీష్ సిరీస్)- జూన్ 27 నుండి స్ట్రీమ్ కానుంది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం జూన్ 27 2025


జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఒక భారతీయ, శ్రీలంక నటి, మోడల్ శ్రీలంకలోని పశ్చిమ ప్రావిన్స్‌లోని కొలంబోలో జన్మించారు. ఆమె మాజీ మిస్ శ్రీలంక యూనివర్స్.

జాక్వెలిన్ ఫెర్నాండెజ్ శ్రీలంకలోని సింహళ కుటుంబంలో జన్మించారు. ఆమె మనామాలోని



హోలీ క్రెస్ట్ బాలికల పాఠశాలలో బహ్రెయిన్‌లో చదువుకుంది. ఆ తర్వాత ఆమె ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోని ముర్రే విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేషన్ చేసింది. అప్పుడు ఆమె మోడలింగ్ వైపు మొగ్గు చూపింది. 2006 సంవత్సరంలో, మిస్ యూనివర్స్ 2006 కొరకు జాక్వెలిన్ మిస్ శ్రీలంకగా పట్టాభిషేకం చేయబడింది. ఆ తర్వాత ఆమె లంకా బిజినెస్ రిపోర్టులో వ్యాఖ్యాతగా వ్యవహరించింది మరియు భారతదేశంలో మోడలింగ్ చేస్తున్నప్పుడు ది డైలీ మిర్రర్ కోసం వారపత్రిక రాసింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






# బర్త్‌డే స్పెషల్



చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికాగోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్?గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్?గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్‌తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికాగోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్‌లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025


**విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ ‘కన్నప్ప’ జూన్ 27న రిలీజ్ కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో కన్నప్ప రూపొందింది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్లు, ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో చిత్రయూనిట్ ప్రమోషన్స్‌ను కూడా ఉవ్వెత్తున నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ మీడియాతో ఆసక్తికరమైన విషయాల్ని పంచుకున్నారు.**



‘మహాభారతం’ సీరియల్ చాలా పెద్దది. అన్ని ఎపిసోడ్స్‌కి నేను దర్శకత్వం వహించలేదు. మరి కొంత మంది దర్శకులు కూడా ఉన్నారు. విష్ణు టీం నుంచి నాకు ఓ సారి కాల్ వచ్చింది. నాతో పాటు ఇంకా కొంత మంది కూడా ఆ సీరియల్‌కు డైరెక్ట్ చేశారు అని చెప్పాను. ఆ తరువాత చాలా రోజుల వరకు కాల్స్ ఏమీ రాలేదు. అనూప్ సింగ్ ఠాకూర్ ఆచారి అమెరికా యాత్ర సినిమాను చేశారు. ఆ టైంలో నా గురించి అనూప్, విష్ణుకి చర్చ జరిగింది. అలా నన్ను మళ్లీ అప్రోచ్ అయ్యారు.

విష్ణు నన్ను హైదరాబాద్‌కు రమ్మన్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు ఓ మూడు, నాలుగు గంటలు చర్చించుకున్నాం. అప్పటి వరకు నాకు కన్నప్ప గురించి అంత పెద్దగా తెలీదు. విష్ణు ఈ కథ గురించి చెప్పిన తరువాత చాలా రీసెర్చ్ చేశాను. మళ్లీ మోహన్ బాబు గారు మరోసారి పిలిచారు. మహాభారతం సీరియల్ గురించి నాతో గంట మాట్లాడారు. అప్పుడు ఈ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చించుకున్నాం. అలా నన్ను ఈ చిత్రానికి ఫైనల్ చేశారు.

# ‘కన్నప్ప’గా విష్ణు మంచు న్యాయం చేశారు

## - ముఖేష్ కుమార్ సింగ్

నేను ఇంత వరకు బుల్లితెరపై చేసినవన్నీ హై బడ్జెట్ ప్రాజెక్టులే. ‘మహా భారతం’ సీరియల్‌ను రూ. 200 కోట్లతో తీశాం. నాకు సినిమాలేమీ కొత్త కాదు. ఇది వరకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఇంగ్లీష్ చిత్రాల్ని నిర్మించాను. నేను బుల్లితెరకు పని చేసినా, వెండితెరకు పని చేసినా ఒకే మైండ్ సెట్‌తో పని చేస్తాను.

‘కన్నప్ప’ కోసం ప్రతీ ఒక్కరూ అద్భుతంగా పని చేశారు. అందరూ ఎంతో అంకిత భావంతో సెట్స్ మీద వర్క్ చేశారు. వారి వల్లే నా పని చాలా ఈజీగా మారిపోయింది. అక్షయ్ సర్, మోహన్‌లాల్ సర్, ప్రభాస్ సర్, మోహన్ బాబు గారు, విష్ణు గారు, బ్రహ్మానందం గారు ఇలా అందరితో పని చేయడం మరిచిపోలేని అనుభూతి. మోహన్ బాబు గారు ఈ వయసులోనూ ఎంతో ప్యాషనేట్‌గా పని చేశారు. నిర్మాతగా ఒకలా ఉండేవారు.. నటించేటప్పుడు ఇంకోలా అనిపించేవారు.

‘కన్నప్ప’ మీద ఇంత వరకు వచ్చిన చిత్రాలన్నీ చేశాను. కన్నడ, తెలుగు, హిందీలో వచ్చిన చిత్రాలన్నీ చూశాను. అన్నింటినీ గమనించాను. వారిలానే నేను కూడా న్యాయం చేయాలని అనుకున్నాను. విష్ణు గారు కన్నప్ప పాత్రకు వంద శాతం న్యాయం చేశారు. చివరి గంట అద్భుతంగా ఉంటుంది.

మా ఆర్ట్ డైరెక్టర్ చాలా రీసెర్చ్ చేశారు. ఎన్నో మ్యూజియంలను సందర్శించారు. వెపన్స్, క్యాస్టూమ్స్ మీద చాలా పరిశోధనలు చేశాం. రెండో శతాబ్దం వాతావరణం తెరపైకి తీసుకు రావడానికి చాలా ప్రయత్నించాం. అందుకే న్యూజిలాండ్‌కు వెళ్లి మూవీని షూటింగ్ చేశాం.

ప్రభాస్ పాత్ర ఎంతో పవర్ ఫుల్‌గా ఉంటుంది. ఇందులో ఎవరి క్యారెక్టర్ కూడా అలా వచ్చి ఇలా వెళ్లేలా ఉండదు. అన్ని పాత్రలు ప్రేక్షకులపై కచ్చితంగా ప్రభావాన్ని చూపిస్తాయి. ఎవ్వరి ఫ్యాన్స్ కూడా ఈ మూవీని చూసి నిరాశచెందరు. ఇప్పటి వరకు చాలా మందికి ఈ మూవీని చూపించాం. అందరూ అద్భుతంగా ఉందని ప్రశంసలు కురిపించారు.
కన్నప్పపై ఇది వరకు వచ్చిన చిత్రాల్లో కూడా లిబర్టీ తీసుకున్నారు. ఇందులో కూడా కొంత వరకు ఫిక్షనల్ పార్ట్ ఉంటుంది. ఫస్ట్ సీన్ నుంచి లాస్ట్ సీన్ వరకు ఇంటర్ లింకింగ్‌గా చూపించాం. శ్రీకాళహస్తి అర్చకులకు ఈ మూవీని చూపించాం. ఈ చిత్రం పూర్తయిన తరువాత అద్భుతంగా ఉందని అర్చకులు మెచ్చుకున్నారు. సెకండ్ పార్ట్ ఎప్పుడు వస్తుందని అడిగారు.

కన్నప్ప అనేది మైథలాజి కాదు.. ఇది మన హిస్టరీ. ఓ ఘటన జరిగితే.. ఒక్కొక్కరు ఒక్కోలా చెబుతుంటారు. కన్నప్ప అనే వాడు ఉండేవాడు. కానీ ఎవ్వరికీ సరిగ్గా తెలీదు. కన్నప్ప తన కంటిని శివుడికి ఇచ్చాడు. ఇదంతా మన చరిత్ర.

మహాభారతం సీరియల్ తీశాను. ఇప్పుడు సినిమాగా తీయాలని అనుకుంటున్నాను. మహాభారతం అనేది పబ్లిక్ ప్రాపర్టీ. ఎవరైనా తీసుకోవచ్చు. రాజమౌళి గారు తీసుకోవచ్చు. అమిర్ ఖాన్ గారు తీసుకోవచ్చు. అది పబ్లిక్ డొమైన్‌లో ఉన్న సబ్జెక్ట్.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025


హీరోయిన్ రెజీనా కసాండ్రా.. ఒకప్పుడు గ్లామర్ రోల్స్‌కు ఏమాత్రం వెనకడుగు వేయలేదు. కానీ ఇప్పుడు విభిన్నమైన కంటెంట్ చిత్రాలను ఎంచుకుంటుంది. అలాగే లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంది. అంతేకాకుండా హారర్ జోనర్ చేసేందుకు సైతం రెడీ అయ్యింది. పలు సినిమాల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు పోషించి మంచి మార్కులు కొట్టేసింది.

రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందంతో ప్రేక్షకులను కవ్వించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్‌లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. 14 సంవత్సరాల వయస్సులో, నటి రెజీనా కసాండ్రా నటుడు ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది. ఆ తర్వాత 2012లో తెలుగులో 'శివ మనసుల శ్రుతి' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది రెజీనా కసాండ్రా. ఈ చిత్రంలో తన నటనకు సైమా ఉత్తమ తొలి నటి అవార్డును గెలుచుకుంది. 2019లో 'ఏక్ లడ్కీ కో దేకా దో' సినిమాతో హిందీలో అడుగు పెట్టింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025


ప్రగ్యాజైస్వాల్ ఎప్పటికప్పుడు హాట్ హాట్‌గా ఫొటోలు వదులుతోంది. ఈ నడుమ అమ్మడి నుంచి సినిమాలు రావట్లేదు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుంది. చాలా హాట్ హాట్‌గా బికినీ ఫొటోలు వదిలింది తాజాగా. ఈ నడుమ వరుస ట్రిప్‌లతో బిజీగా ఉంటుంది ఈ బ్యూటీ. తాజాగా మరోసారి ఇలాంటి ఫొటోలతో రెచ్చిపోయింది. ఈ సారి ఏదో ట్రిప్ కు వెళ్లగా.. సముద్రంలో తన అందాలతో రెచ్చిపోయింది. బికినీ వేసుకుని ఘాటు ఫొటోలతో హల్ చల్ చేసింది. ఈ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇంత ఘాటు పరువాలను చూపించిన తర్వాత ఎలా అంటూ కామెంట్స్ పెడుతున్నారు ఆమె ఫ్యాన్స్. పాపకు వయసు పెరుగుతున్నా అందం తగ్గట్లేదని కామెంట్లు చేస్తున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025


పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చారిత్రక యోధుడిగా కనువిందు చేయనున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకులు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రక యోధుడిగా నటిస్తుండటంతో పాటు, భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా చిత్రంగా రూపొందుతుండటంతో 'హరి హర వీరమల్లు'పై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

గ్లింప్స్, టీజర్‌లో యోధుడిగా కనిపించిన పవన్ కళ్యాణ్ లుక్‌కి, అద్భుతమైన విజువల్స్‌కి విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి. రికార్డు వ్యూస్‌తో సామాజిక మాధ్యమాల్లో సంచలనాలు సృష్టిస్తున్నాయి.

'హరి హర వీరమల్లు' నుంచి వచ్చే ప్రతి కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచేస్తోంది. ఆ అంచనాలకు తారాస్థాయికి తీసుకెళ్ళేలా.. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ట్రైలర్ త్వరలో విడుదల కాబోతుంది. అంతేకాదు, చిత్ర విడుదల తేదీని కూడా తాజాగా నిర్మాతలు ప్రకటించారు.





క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'ఘాటి' గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్స్ సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. ఘాటిని UV క్రియేషన్స్ సమర్పిస్తుంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తారు. ఘాటి జూలై 11న రిలీజ్ కానుంది.

మేకర్స్ తాజాగా జానపద ఊపుతో నిండిన పాట "సైలోరే" సాంగ్‌ని విడుదల చేశారు. ఇది ఓ ఎనర్జిటిక్ బ్లాస్టర్‌లా ఉంది. ప్రకృతి సౌందర్యంతో నిండిన అడవులను నేపథ్యంగా చేసుకున్న ఈ ఫోక్ వెడ్డింగ్ యాంథమ్‌లో లీడ్ పెయిర్ ఉత్సవంగా కనిపించి ప్రేక్షకులను అలరించారు. అనుష్క, విక్రమ్ కొత్తగా పెళ్లి అయిన జంటగా సంగీతం, నృత్యం, సాంస్కృతిక వెలుగులతో చుట్టూ ఉంటూ అడవిని రంగుల విందుగా, మేళా తాళాలతో, భావోద్వేగాలతో నింపారు.

నాగవెల్లి విద్యాసాగర్ స్వరపరిచిన ఈ మనసును తాకే పాట జానపదపు స్వరాలను భావోద్వేగాలకు మిళితం చేస్తూ అద్భుతంగా వుంది. కృష్ణ రాసిన సాహిత్యం హుషారు వుంది. లిప్సిక భాష్యం, సాగర్ నాగవెల్లి, సోనీ కోమండూరి ఆలపించిన ఈ పాట ఉత్సవాన్ని మరింత పెంచింది. రాజు సుందరం కోరియోగ్రఫీ అద్భుతంగా వుంది.

ఈ సినిమాకి మనోజ్ రెడ్డి కటాసాని సినిమాటోగ్రఫీ, తోట తరణి ఆర్ట్ డైరెక్టర్. సాయి మాధవ్ బుర్రా మాటలు రాశారు. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషలలో పాన్ ఇండియా విడుదల అవుతుంది.

# ఏషియన్ వారసురాలితో చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇటీవల ఇండస్ట్రీకి కొంతమంది కొత్త దర్శకులను పరిచయం చేస్తున్నారు. విశ్వంభర చిత్రంతో వశిష్ట దర్శకత్వంలో ఆయన నటించిన విషయం తెలిసిందే. అదే విధంగా ఇప్పుడు కొత్త నిర్మాతలను కూడా న్యూ జనరేషన్‌ని ఎంకరేజ్ చేస్తున్నారు. ఆల్రెడీ తన కుమార్తె సుస్మితను నిర్మాతగా ఇంట్రడ్యూస్ చేశారు. ప్రస్తుతం ఆయన ఏషియన్ వారసురాలు జాహ్నవి నారంగ్‌తో సినిమా చేయనున్నట్లు 'కుబేర' చిత్ర సక్సెస్‌మీట్‌లో ఆయన చెప్పకనే చెప్పారు. వీలైతే జాహ్నవీ నారంగ్ ప్రొడక్షన్‌లో ఒక సినిమా ఖచ్చితంగా చేస్తానని ఆయన మాట ఇచ్చారు. దీన్ని బట్టి ఆల్రెడీ టాక్స్ జరుగుతున్నాయా. లేక వీరిద్దరి కాంబినేషన్‌లో కథ విని ఓకే అనేసుకున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ నాగార్జున నటించిన కుబేర్ చిత్ర వేదికగా ఆయన ఏషియన్ ప్రొడక్షన్‌లో సినిమా చేయడానికి సిద్ధం అన్నట్లు ప్రకటించారు. మరి వీరిద్దరి కాంబినేషన్‌లో ఎలాంటి సినిమా రానుంది. అన్నది వేచి చూడాలి.





నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం



నేషనల్ క్రష్‌గా పేరు పొందింది స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా. నాగశౌర్యతో చేసిన 'ఛలో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టింది ఈ కన్నడ బ్యూటీ. గీత గోవిందం, భీష్మ, సరిలేరు నీకెవ్వరు వంటి విజయవంతమైన చిత్రాలతో తన ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు, అల్లు అర్జున్ సరసన నటించిన 'పుష్ప' లో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా తన క్రేజ్‌ను పెంచుకుంది. బాలీవుడ్‌లోనూ విజయ పథం.. సౌత్‌లో మాదిరిగా బాలీవుడ్ లోనూ రష్మిక తన పాపులారిటీని మరింత పెంచుకుంటోంది. రణబీర్ కపూర్ సరసన నటించిన 'యానిమల్' వైష్ణవ్ యుద్ధాల నేపథ్యంలోని 'ఛావా' చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సాధించింది. ఇక ఇప్పుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' సినిమాలో ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించగా.. రష్మిక కీలక పాత్రలో నటించింది.

దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రం ఇటీవలే విజయవంతంగా నిలిచింది. ఇటీవల జరిగిన సక్సెస్ మీట్ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు." ఆల్‌టైమ్ హిట్‌గా 'కుబేర'" ఈ ఈవెంట్‌లో మొదటగా మాట్లాడిన నాగార్జున.. "శేఖర్ కమ్ముల నాకు ఇచ్చిన పాత్ర చాలా విభిన్నంగా అనిపించింది. మొదట్లో డౌట్‌గా అనిపించినా, ఫలితంగా ప్రేక్షకులు మెచ్చినప్పుడు నిజంగా సంతృప్తి కలిగింది అన్నారు. రష్మిక గురించి మాట్లాడుతూ.. తను నేషనల్ క్రష్ మాత్రమే కాదు, నా క్రష్ కూడా. ఈ సినిమాలో నిన్ను చూస్తుంటే 'క్షణక్షణం'లో శ్రీదేవిలా కనిపించావు అంటూ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై రష్మిక ఆనందంతో మురిసిపోయింది. " నాదే మెయిన్ క్యారెక్టర్ అనుకున్నా కానీ.. కుబేర సినిమాపై నాగార్జున షాకింగ్ కామెంట్స్ " అలానే ఆ తర్వాత మాట్లాడిన మెగాస్టార్ చిరంజీవి సైతం రష్మికపై ప్రశంసలు కురిపించారు. "నాగ్ అన్న చెప్పాల్సినదంతా చెప్పేశాడు, అయినా నేను ఓ మాట చెబుతా – నువ్వు నేషనల్ క్రష్ కాదు, నా క్రష్ కూడా! నీ మొదటి సినిమా ఈవెంట్‌కు కూడా నేను గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ పెర్ఫార్మెన్స్ చూస్తున్నా. సినిమాకొక పాత్రగా నీవు మారుతున్న తీరు చూస్తుంటే గొప్పగా ఉంది," అని అన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025




దివి వద్య ..తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకుంటున్న యువ నటి, మోడల్. ఆమె కేవలం అందంతోనే కాదు, తన నటనతో, ఆత్మవిశ్వాసంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. దివి వద్య అందే గుర్తు పట్టని వారండరు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన దివి ఆ తర్వాత నటిగా ఎంట్రీ ఇచ్చింది. దివి సినీ రంగ ప్రవేశం 2019లో వచ్చిన సూపర్ స్టార్ మహేష్ బాబు చిత్రం 'మహర్షి'తో జరిగింది. ఈ సినిమాలో ఆమె చిన్న పాత్రలో కనిపించినా, తన నటనతో, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత A1 ఎక్స్‌ప్రెస్' వంటి చిత్రాల్లో నటించారు. బిగ్‌బాస్ రియాల్టీ షోతో ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. ముందు కొన్ని సినిమాల్లో నటించినా రాని గుర్తింపు బిగ్‌బాస్ ఒక్క షోతో వచ్చింది. మహేష్ బాబు మహర్షి, చిరంజీవి గాడ్ ఫాదర్ వంటి సినిమాల్లో నటించింది. మంచి హైట్ ,ఫిజిక్ దివి సొంతం. హీరోయిన్ మెటీరియల్ అయినప్పటికీ పెద్దగా అవకాశాలు రావడం లేదు. బిగ్ బాస్ ఇచ్చిన పాపులారిటీతో దివి కొన్ని వీడియో సాంగ్స్, వెబ్ సిరీస్‌లో నటించింది. బిగ్ బాస్ నుండి బయటకు వచ్చిన తర్వాత దివికి సినిమా, వెబ్ సిరీస్ అవకాశాలు వెల్లువెత్తాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' సినిమాలో ఆమె ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించారు. అలాగే, అల్లు అర్జున్ నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప 2: ది రూల్' లో కూడా ఆమె ఒక పాత్రలో నటిస్తున్నారు. దివి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'లంబసింగి' కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాతో పాటు పలు మ్యూజిక్ వీడియోలు, వెబ్ సిరీస్‌లలో కూడా నటించి తనని తాను నిరూపించుకుంటున్నారు.

అందాల ముద్దుగుమ్మ పూజా హెగ్డే ఒకలైలా కోసం అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆ తర్వాత మెల్లమెల్లగా స్టార్ హీరోల సరసన నటించే అవకాశం దక్కించుకుంది. మధ్యలో ఈ బ్యూటీకి వరుస హిట్స్ రావడంతో స్టార్ హీరోయిన్ అయింది. ఇక పూజా కెరీర్‌కి తిరుగు లేదు అని అనుకునే సమయంలో గ్రాఫ్ పడిపోయింది. వరుస ఫ్లాపులతో సినిమా అవకాశాలు అందిపుచ్చుకోవడమే కష్టం అయింది. ఇక వచ్చిన అవకాశాలు కూడా మెల్లమెల్లగా జారిపోతున్నాయి. దీంతో పూజా హెగ్డే కెరీర్ డైలమాలో పడింది. ప్రభాస్ తో రాధే శ్యామ్ చేసిన అమ్మడు ఆ నెక్ట్స్ మహేష్ తో గుంటూరు కారం చేసే ఛాన్స్ అందుకుంది. కాని ఎందుకో మధ్యలో తప్పుకుంది. ఆ తర్వాత తెలుగు సినిమాలు పూజాని పలకరించడం లేదు. ఇటీవల రెట్రో సినిమా ప్రమోషన్ సమయంలో పూజా హెగ్డే ఒక తెలుగు సినిమా చేస్తున్నట్టు వెల్లడించింది. ఐతే ఆ టీం అఫీషియల్ గా అనౌన్స్ చేసే దాకా వెయిట్ చేయాలని చెప్పింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025




మిర్నా మీనన్.. కథానాయికగా తమిళం, మలయాళం, తెలుగు చిత్రాలలో నటించింది. అధితి మీనన్‌గా తన సినీ కెరీర్ ప్రారంభించింది ఈ బ్యూటీ. చూడచక్కని రూపుతో కుర్రకారును ఫిదా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా సోషల్ మీడియా వేదిక కొన్ని ఫోటోలను పంచుకుంది ఈ వయ్యారి. ఈ ఫోటోలపై మీరు కూడా ఓ లుక్కెయ్యండి మరి.15 డిసెంబర్ 1992న కేరళ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశం ఇడుక్కి జన్మించింది అందాల భామ మిర్న మీనన్. ఈ వయ్యారికి సయన సంతోష్, అదితి మీనన్ అనే మరో రెండు పేరు కూడా ఉన్నాయి. మొదటి రెండు సినిమాల్లో అదితి మీనన్ అనే ఉంటుంది. ఈమె తండ్రి పేరు సంతోష్ కుమార్, తల్లి పేరు శోబనా సంతోష్. ఈ వయ్యారి భామకి ఇద్దరు సోదరీమణులు కూడా ఉన్నారు. కేరళలోని ఇదుక్కిలో రామకల్‌మేడులో ఉన్న సేక్రేడ్ హార్ట్

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025




సోషల్ మీడియా రాకతో చాలా మంది బ్యూటీలు యువతలో క్రేజ్ దక్కించుకున్నారు. తమ టాలెంట్‌ను ఎలా బయట పెట్టాలో తెలియక కుమిలిపోయిన వారికి సోషల్ మీడియా ఓ ఫ్లాట్‌ఫాంలా నిలిచింది. ఈ దెబ్బకి రాత్రికి రాత్రి స్టార్స్‌గా మారినవారు ఎందరో. ఇలాంటి వారిలో బాలీవుడ్ ముద్దుగుమ్మ సాక్షి మాలిక్ కూడా ఒకరు. అరేబియన్ గుర్రంలా ఉండే సాక్షి మాలిక్ తన అందాలతో కుర్రకారు నిద్రలేకుండా చేస్తోంది. 21 జనవరి 1997న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జన్మించారు సాక్షి మాలిక్. నోయిడాలోని జైపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ పూర్తి చేసిన ఈ ముద్దుగుమ్మ చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవారు. పలు మోడలింగ్, ఫ్యాషన్ షోలలో పాల్గొని మంచి గుర్తింపు దక్కించుకుంది సాక్షి మాలిక్. చదువు పూర్తి చేసిన తర్వాత తన మకాంను ముంబైకి మార్చింది ఈ బ్యూటీ. మోడలింగ్‌లో ఉన్న కొద్దిపాటి అనుభవంతో అవకాశాల కోసం ప్రయత్నించింది. ఈ క్రమంలో టీవీ యాడ్స్‌లో నటించింది. నైకా, పీసీ జ్యువెలరీ వంటి బ్రాండ్స్‌కు సంబంధించిన వాణిజ్య ప్రకటనల్లో నటించింది. తన అందచందాలతో బాలీవుడ్ దర్శక నిర్మాతల కళ్లలో పడిన ఈ ముద్దుగుమ్మకు హిందీ సినిమాలలో అవకాశాలు వచ్చాయి.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం జూన్ 27 2025


సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న లేటెస్ట్ యునినామస్ బ్లాక్ బస్టర్ శేఖర్ కమ్ముల 'కుబేర'. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మించారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై యునానిమస్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని హౌస్ ఫుల్  బుకింగ్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ బ్లాక్ బస్టర్ కుబేర సక్సెస్ మీట్ నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది.

బ్లాక్ బస్టర్ కుబేర సక్సెస్ మీట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది నా సక్సెస్ మీట్‌లా అనిపిస్తుంది. అలాంటి ఆనందాన్ని ఇక్కడ పొందుతున్నాను. ఇక్కడ ఉన్నవాళ్లంతా నాకు కావలసిన వాళ్లు. వాళ్ళ మొహంలో ఆనందం చూస్తుంటే ఇది నా సక్సెస్ మీట్ అనిపిస్తోంది. ఇక్కడకి నేను గెస్ట్‌గా రాలేదు. మీలో ఒకడిగా, ఆత్మీయుడుగా వచ్చాను. నాగార్జున ఈ సినిమాకు ముందు ఒకసారి కలిశారు. కుబేర గురించి అడిగాను. ఇందులో ఒక డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ధనుష్ లీడ్ క్యారెక్టర్ అని చెప్పారు. ఎలా ఒప్పుకున్నావు అని అడిగాను. నాకు ఎక్కడో డిఫరెంట్‌గా చేయాలని ఉంది. కొత్త గేట్స్ ఓపెన్ చేయాలనిపిస్తుంది అలా ఈ సినిమాఉపయోగపడుతుందని చెప్పారు. నేను సినిమా చూశాను. ఆయన చెప్పినది **100%** కరెక్ట్. ఈ సినిమా తర్వాత తను మరో **40** ఏళ్లు అద్భుతంగా రాణిస్తారనేది వాస్తవం. ఈ క్యారెక్టర్ శేఖర్ రాయడం, అది నాగార్జున గారుప్పుకొని చేయడం ఇదే ఫస్ట్ సక్సెస్‌గా భావిస్తున్నాను. దేవ క్యారెక్టర్‌లో ధనుస్‌ని తప్ప ఇంకెవరిని ఊహించుకోలేం. ఆ క్యారెక్టర్ చూసిన తర్వాత అలా అనిపించింది. సినిమా చూస్తున్నప్పుడు ధనుష్ ని గుర్తించలేకపోయాను. అంతలా క్యారెక్టర్‌లో ఇన్వాల్వ్ అయిపోయారు. ఈ సినిమాని ఒక సినిమాలా కాకుండా ఒక ఎక్స్పీరియన్స్‌లా చూశాను. వాస్తవంగా జరుగుతున్నట్టుగా అనిపించింది. ఒక్కొక్క సినిమాని ఆణిముత్యం లాగా చేస్తూ ప్రేక్షకుల గుండెల్లో ఒక సుస్థిరమైన స్థానాన్ని ఏర్పరచుకున్నా శేఖర్ కమ్ముల. స్టేట్ రౌడీ షూటింగ్ జరుగుతున్నప్పుడు శేఖర్ కమ్ముల నన్ను ఓ అభిమానిలా కలిశారు. ఆరోజే సినిమా ఇండస్ట్రీలో స్థిరపడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఇలాంటి ఆణిముత్యాలు లాంటి సినిమాలు తీసి ప్రేక్షకుల మన్ననలని పొందుతున్న దర్శకుడిగా ఆయన ఉండడం నిజంగా నాకు చాలా గర్వంగా ఉంది. ఈ సిల్వర్ జూబ్లీ ఇయర్ సందర్భంగా ఆయనకి మరొకసారి నా అభినందనలు తెలియజేస్తున్నాను. శేఖర్ కమ్ముల సినిమాలో వాస్తవానికి దగ్గరగా ఉంటాయి. ఈ సినిమాల పాత్రలు కూడా దేవ దీపక్ అనే గుర్తు పెట్టుకుంటాం. నాగ్ అనుకున్నట్లుగా ఇది ఆయనకి మరో డోర్ ఓపెన్ అయింది. మరిన్ని ఫెంటాస్టిక్ క్యారెక్టర్స్ ఆయనకి వస్తాయి. ఆయన దోవలో కూడా నేను వస్తానని అనుకుంటున్నాను. ఈ సినిమాలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగింది. రష్మిక ఫెంటాస్టిక్‌గా పెర్ఫార్మ్ చేసింది. తన ఫస్ట్ సినిమా వచ్చినప్పుడు నేను గెస్ట్‌గా వచ్చాను.  తను నేషనల్ కాదు ఇంటర్నేషనల్ క్రష్ అయిపోయింది. తన క్యారెక్టర్‌లో ఇంటెన్సిటీ ఈ సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో సమీరా క్యారెక్టర్ చూసినప్పుడు చూడాలని ఉందిలో సౌందర్య గుర్తుకొచ్చింది. ఈ సినిమా మొత్తంలో తన క్యారెక్టర్ ట్రాన్స్ఫర్మేషన్ అద్భుతంగా ఉంది. ఈ సినిమాలో హృదయానికి హత్తుకుపోయిన క్యారెక్టర్ దేవ. ఈ క్యారెక్టర్‌కి ధనుష్ తప్ప ఇంకెవరూ చేయలేరు .అంత స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి క్యారెక్టర్ చేయగలిగే యాక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది ఇండియాలో ధనుష్ ఒక్కరే. అంత నేచురల్‌గా క్యారెక్టర్‌లో ఇమిడిపోయారు. ఈ సినిమాతో తనకి బెస్ట్ యాక్టర్ అవార్డు రావాలి. తనకు అడ్వాన్స్ కంగ్రాజులేషన్స్ చెప్తున్నాను. ఆయనకు రాకపోతే అసలు నేషనల్ అవార్డు అనేదానికి అర్థమే లేదు. తనకి ఈ సినిమాకి అవార్డు వస్తే కనుక ప్రతి ఒక్కరికి గర్వకారణం. సునీల్ నాన్న నారాయణ దాస్ చాలా హానెస్ట్ పర్సన్. ఈ సినిమా బిజినెస్‌లో అంత నిజాయితీగా ఉండే వ్యక్తులు మరొకరు లేరు. ఆయన వారసులుగా సునీల్, థర్డ్ జనరేషన్ లో జాన్వి  ముందుకు వెళ్లడం అనేది చాలా ఆనందంగా ఉంది. జాన్వి తో ఒక సినిమా చేస్తాను(నవ్వుతూ) వారు కుబేర లాంటి మరెన్నో సక్సెస్ఫుల్ సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. డిఓపి నికేత్ ఫెంటాస్టిక్ జాబ్. సినిమా చాలా రిచ్‌గా ఉంది. ఇక్కడ యంగ్స్టర్స్‌ని చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఇండస్ట్రీ ముందుకు వెళ్లాలంటే ఇలాంటి యంగ్స్టర్స్ రావాలి. ఇదే ఎనర్జీతో ఇండస్ట్రీ కళకళలాడాలని కోరుకుంటున్నాను. దేవిశ్రీప్రసాద్ నా బిడ్డ లాంటివాడు. నా కం బ్యాక్ లో కూడా అద్భుతమైన ఆల్బమ్స్ ఇచ్చాడు. తన ఎనర్జీ డే బై డే పెరిగిపోతుంది. దేశం మొత్తం తనని కీర్తిస్తోంది. సినిమా చాలా మ్యూజికల్‌గా ఉంది. అది దేవిశ్రీ రికార్డింగ్ లో అద్భుతం చేశాడు. ఇందులో తల్లి మీద పాడిన పాట ఖైదీ **150** లో నీరు నీరు పాటని మైమరిపించే లాగా అనిపించింది. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాను. ఇలాంటి సినిమాలు రావాలి. సినిమా సక్సెస్ గగనం అయిపోతున్న రోజులువి. థియేటర్స్ కి ఆడియన్స్ రప్పించడం గగనం అయిపోతున్న రోజులు ఇవి. ఇలాంటి సమయంలో ఇలాంటి కంటెంట్ వుంటే  ఆడియన్స్ థియేటర్స్‌కి వస్తారని భరోసా కల్పించిన సినిమా ఇది. ఈ క్రెడిట్ శేఖర్ కమ్ములకే దొరుకుతుంది. కంటెంట్ బాగుంటే హ్యూమన్ ఎమోషన్స్‌ని టచ్ చేయగలిగితే ఆడియన్స్ థియేటర్స్‌కి వస్తారని కుబేర సినిమా నిరూపించింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం జూన్ 27 2025









నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర

